ప్రభాత సమాచారం
Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
■ శనివారం | 5 అక్టోబర్ 2024 | ■ 10 పేజీలు




కొనసాగుతున్న

## నవరాత్రి ఉత్సవాలు

- రెండవ రోజు బ్రహ్మచారిణి అవతారంలో అమ్మవారు
- బాసర సరస్వతీ క్షేత్రంలో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు
- భక్త జనసంద్రమైన బాసర క్షేత్రం
- అమ్మవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

- వివరాలు 10లో



## కలప తెప్పలు

9లో

# అధికారుల కళ్లకు గంతలు



- సరిహద్దుల్లో పుష్పరాజ్‌లు..
- ప్రాణహితను దాటిస్తున్న కలప దొంగలు
- జోరుగా అక్రమ కలప దందా.. యథేచ్ఛగా తరలింపు
- హద్దులు మీరి.. అక్రమ దారిలో పొరుగు రాష్ట్రానికి
- మాఫియాగా ఏర్పడి.. యథేచ్ఛగా కలప దోపిడీ
- ప్రాణహిత నదితీర ప్రాంతంలో అక్రమ దందా
- ప్రాణహిత, జాతీయ రహదారి మార్గంలో కలప రవాణా
- తెప్పల ద్వారా ప్రాణహిత నదిమీదుగా మహారాష్ట్రకుతరలింపు
- కలప అక్రమ రవాణాకు అడ్డాగా ప్రాణహిత తీరం
- దాడులు చేసిన ఫలితం శూన్యం

■ మంచిర్యాల ప్రతినిధి, ప్రభాత సమాచారం

ప్రాణహిత నది మీదుగా టేకు కలప అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. స్మగ్లర్లు కలపను తెప్పలుగా మార్చి నది మీదుగా అక్రమంగా తరలిస్తున్నారు. అధికారుల కళ్లు కప్పి మహారాష్ట్ర నుంచి మంచిర్యాల మీదుగా ఇతర జిల్లాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పొరుగు రాష్ట్రం నుంచి కలప అక్రమ రవాణా తగ్గినట్లు అధికారులు భావిస్తున్నప్పటికీ స్మగర్లు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా లక్షల రూపాయల విలువగల కలపను ఎల్లలు దాటిస్తూనే ఉన్నారు. మహారాష్ట్రలోని పలు గ్రామాలకు ప్రాణహిత ఇవతలి వైపున ఉన్న పలు ఊర్లతో రాకపోకలు, వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఇందులో అక్రమంగా చేసే దందాలే అధికంగా ఉన్నాయి. ప్రాణహిత నది సరిహద్దున ఉన్న మహారాష్ట్ర అటవీ ప్రాం తం నుంచి మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి, వేమనపల్లి మండలాల్లో వివిధ గ్రామాల మీదుగా జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు కలప అక్రమ రవాణా అవుతోంది. ఆయా మండలాల్లోని పలు గ్రామాలు ప్రాణహిత నదీ తీరానికి సరిహద్దున ఉన్నాయి. నదీ అవతలి వైపు ఉన్న మహారాష్ట్రలోని తేకడ, రేగుంట, గర్కపల్లి, మొట్లగూడెం తదితర ప్రాంతాల నుంచి అక్కడి స్మగర్లు టేకు చెట్లను నరికి దుంగలుగా మలుస్తున్నారు.

రైతులు దళారులను

## నమ్మిమోసపోవద్దు

- మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పంట కొనుగోళ్లు
- క్వింటాలు మద్దతు ధర రూ.4,892
- రైతులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలి
- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



రైతులు సాగు చేసిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని ఎమ్మెల్యే పాయల్ శంకర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో అదనపు కలెక్టర్ శ్యామల దేవితో కలిసి సోయా పంట కొనుగోళ్లను ప్రారంభించారు. ప్రభుత్వం కనీస మద్దతు ధర క్వింటాలకు 4892 నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు.

వివరాలు 10లో..

అమ్మలగన్నమ్మ అడెల్లి

## మహా పోచమ్మ

- నేడు, రేపు అడెల్లి పోచమ్మ గంగ నీళ్ల జాతర
- జాతరకు ముస్తాబైన అమ్మవారి ఆలయం..
- అడెల్లి మహా పోచమ్మ ఆలయ చరిత్ర ఘనం
- ఆదాయం పెరిగినా సౌకర్యాలు అంతంతే..
- ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి

-వివరాలు 7లో



నిర్లక్ష్యపు డ్రైవింగ్..

## జీవితాలను మింగేస్తుంది

- రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

నిర్లక్ష్యం డ్రైవింగ్ జీవితాన్ని మింగేయడంతో పాటు తమ కుటుంబాల భవిష్యత్తును లేకుండా చేస్తుందని రామగుండం కమిషనర్ శ్రీనివాస్ అన్నారు.




వివరాలు 9లో

బాసర ట్రిపుల్ ఐటీని

## సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్

- కమిషన్ సభ్యులకు ఇబ్బందులు తెలిపిన విద్యార్థులు



వివరాలు 10లో




ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

## బాధ్యతగా పనులు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ దీపక్ తివారీ



**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** చేపట్టిన పనులు బాధ్యతగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ హాస్పిటల్‌లో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. హాస్పిటల్ బిల్డింగ్ పనులకు సంబంధించి పనికిరాని సామగ్రి ఇష్టానుసారంగా ఆవరణలో పడేయడం పట్ల కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అపరిశుభ్రతతో పారిశుధ్యం లోపించి రోగాలు ప్రబలే అవకాశం ఉందని ఆయన అన్నారు. వెంటనే ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. అశుభ్రతకు కారణమైన కాంట్రాక్టర్‌కు రూ.10 వేల జరిమానా విధించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

## జర్నలిస్టు ఆత్మహత్య..

**వాంకిడి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** మండలంలోని ఖిరిడీ గ్రామానికి చెందిన వడ్లూరి సురేష్ 42. గురువారం రాత్రి మద్యం మత్తులో గడ్డి మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.



కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఓ దినపత్రికలో జర్నలిస్టుగా పని చేస్తున్న సురేష్ గత కొన్నేళ్లుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. ఇదే క్రమంలో తన పిల్లల కనీస అవసరాలు కూడా తీర్చలేక పోతున్నానని మనస్తాపానికిలోనై మద్యం మత్తులో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గమనించి హుటాహుటిన ఆసిఫా బాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల రెఫర్ చేశారు. చికిత్స పొందుతూ శుక్రవారం వేకువజామున మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ పేర్కొన్నారు.

## ప్రాణాలు కాపాడిన పోలీసులు..

**దండేపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** గూడెం గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకుందుకు సిద్ధమైన వ్యక్తిని దండేపల్లి, లక్షెట్టిపేట బ్లూకోర్ట్స్ పోలీసులు కాపాడారు. చొప్పదండికి చెందిన నామాసాని శ్రీకాంత్ అనే డ్రైవర్ బెల్లంపల్లిలో తన బంధువుల ఇంటికి వెళ్లి అక్కడ గొడవ కావడంతో ఆత్మహత్య చేసుకుని చనిపోతానని చెప్పి గూడెం గోదావరికి చేరుకొని కుటుంబసభ్యులకు వీడియో కాల్ చేసి గోదావరిలో దూకి చనిపోతున్నానని చెప్పగా కుటుంబ సభ్యులు 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో లక్షెట్టిపేట, దండేపల్లి పోలీసుల స్టేషన్లకు చెందిన బ్లూ కోర్ట్ పోలీసులు సకాలంలో స్పందించి సమన్వాయంతో వ్యక్తిని పట్టుకొని కౌన్సిలింగ్ ఇచ్చి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లి కుటుంబసభ్యులను పిలిచి అప్పగించారు. విధి నిర్వహణలో సకాలంలో గోదావరి బ్రిడ్జి వద్దకు చేరుకొని వ్యక్తి ప్రాణాలు కాపాడిన బ్లూ కోర్టు పోలీసులు లక్ష్మయ్య, శేఖర్, హోమ్ గార్డ్ బ్రమ్మం, రత్నాకర్ రాజు లను లక్షెట్టిపేట సిఐ అల్లం, నరేందర్, లక్షెట్టిపేట దండేపల్లి ఎస్సైలు సతీష్, ఉదయ్ కిరణ్ అభినందించారు.



# స్వచ్ఛతాహి సేవ.. కోనేరు సుందరీకరణ

**ముథోల్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** నియోజవర్గ కేంద్రమైన ముధోల్‌లోని ముక్తా దేవి ఆలయం ఎదురుగా ఉన్న కోనేరును స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సుందరీకరణ చేయనున్నట్లు డిఆర్డిఓ విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆలయం ఎదురుగా ఉన్న కోనేరును పరిశీలించి పలు వివరాలను విడిసీ సభ్యులు, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో చర్చించారు. మరమ్మత్తులు చేయించినట్లయితే భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. దీంతో నీటి మట్టం భూమిలో పెరగడం వలన రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కోనేరు కొన్ని వందల సంవత్సరాల క్రితంకు సంబంధించిన కోనేరు అని గ్రామస్తులు చెప్పారు. ఈ కోనేరు ప్రాశ్యాస్తం కలిగిందని, మరమ్మతులు చేయిస్తే ఉపయోగంలోకి వస్తుందని గ్రామస్తులు తమ అభిప్రాయాలను తెలిపారు. సంబంధిత నివేదికను జిల్లా కలెక్టర్‌కు నివేదించనునట్లు డిఆర్‌డిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివకుమార్, ఏపీఓ శిరీషారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటపూర్ రాజేందర్, మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షులు రోళ్లరమేష్, వీడిసి అధ్యక్షుడు నారాయణ, నాయకులు ధర్మపురి సుదర్శన్, తాటివర్ రమేష్, జీవన్, లవన్, తదితరులు పాల్గొన్నారు.



## కాలినడకన విజయవాడకు దుర్గమ్మ చెంతకు

**ఇచ్చోడ, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** ఇచ్చోడ మండలంలో సుభాష్‌నగర్ కాలనీకి చెందిన దుర్గాదేవీ అమ్మవారి భక్తుడు గుజరాతీ సాయి కిరణ్ ఆదిలాబాద్ నుండి విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి కాలినడకన బయలు దేరాడు. ఆదిలాబాద్ నుంచి నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, వరంగల్, ములుగు, భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల మీదుగా 8 రోజుల పాటు కాలినడకన విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి పాదయాత్రగా చేరుకుంటానని తెలిపారు.



## శనిగ కుంట పేల్చివేత నిందితులకు సహకరించిన ఇద్దరి అరెస్ట్

**చెన్నూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని శనగకుంట వద్ద గల మత్తడిని జిలెటిన్ స్టిక్స్ తో పేల్చారు. ఆ నిందితులకు సహకరించిన కేసులో పరారీలో ఉన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ భర్త రామ్ లాల్‌ను అరెస్ట్ చేసినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. జైపూర్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 16వ తేదీన పట్టణంలోని శనిగ గుంట మత్తడిని జిలెటిన్ స్టిక్స్ తో పేల్చి వేసిన నిందిస్తులను అరెస్టు చేసి విచారించారు. పట్టణంలోని పదిమంది భూమాఫియా గాళ్లు శనిగకుంట చెరువులోని ఎఫ్‌టీఎల్ పరిధిలో గల భూమిలో అక్రమంగా మట్టి పోసి వెంచర్లు చేశారు. ఈ క్రమంలో మత్తడి ఎత్తు ఎక్కువగా ఉండటంతో తమ వెంచర్ల లోని ప్లాట్లు నీటితో మునిగిపోతుందని ఉద్దేశంతో అదే వార్డుకు చెందిన పెండ్యాల లక్ష్మణ్ , మధు, శ్రీనివాస్ లకు డబ్బులు ఆశ చూపి మత్తడిని కూల్చివేసే ఒప్పందం కుదుర్చుకున్నారు. మత్తడిని జిలెటిన్ స్టిక్స్ తో పేల్చి వేయగా అది గమనించిన ఆయకట్టు రైతులు ఇరిగేషన్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వగా, ఇరిగేషన్ శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేశారు. అందులో భాగంగానే నలుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని వారికి సహకరించిన వివిధ పార్టీలకు చెందిన ఏడుగురిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ భర్త రామ్ లాల్ ను శుక్రవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ రవీందర్ పాల్గొన్నారు.



## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణకు పటిష్ట భద్రత



### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణకు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాము సంద ర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం గత పార్లమెంట్ ఎన్నికల్లో సాంకేతిక సమస్యలతో ఆగిపోయిన 1 బ్యాలెట్ యూనిట్, 10 వీవీ ప్యాట్ లను మరమ్మతుల కోసం ఈసీఐఎల్ హైదరాబాద్ కు పంపించనున్నట్లు తెలిపారు. ఈవీఎం గోదాములో పోలీస్ భద్రత తో పాటు సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిరంతరం నిఘాలో ఉంటుందని చెప్పారు.



## కోడి పందాల స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి

### 15 మంది అదుపులోకి..

**బెజ్జూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** కోడి పందాల స్థావరాలపై పోలీసులు మెరుపు దాడి చేసిన ఘటన బెజ్జూర్ మండల పరిధిలోని మొగవెల్లి అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. కోడి పందాల స్థావరాలపై కౌటాల సీఐ ముత్యం రమేష్ ఆధ్వర్యంలో చింతల మానేపల్లి ఎస్సై నరేష్, బెజ్జూర్ ఎస్సై విక్రం గురువారం రాత్రి మెరుపు దాడి నిర్వహించారు. ఈ మేరకు పందాలు ఆడుతున్న 30 మంది బైక్లు, నాలుగు కోళ్లు, రూ. 3,289 నగదును స్వాధీనం చేసుకున్నట్లుగా ఎస్సై విక్రమ్ తెలిపారు. అదేవిధంగా కోళ్ల పందాలు ఆడుతోన్న 15 మందిని అదుపులోకి తీసుకుని విచారిస్తామని తెలిపారు.

## మారుమూల గ్రామ వాసికి డాక్టరేట్..

**వేమనపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** మారుమూల గ్రామానికి చెందిన కామెర పురుషోత్తం హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మంచిర్యాల జిల్లా ముల్కలపేట గ్రామానికి చెందిన కామెర లక్ష్మి, నారాయణ గార్ల కుమారుడు కామెర పురుషోత్తం. "తెలంగాణలో భావ కవిత్వం వస్తువు శిల్పం" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినదుకుగాను హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ ప్రధానం చేశారు. పురుషోత్తం విద్యాభ్యాసం అంతా ఇంటిగ్రేటెడ్ స్థాయి నుంచి పీహెచ్డీ స్థాయి వరకు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరిగింది. యుజిసి నిర్వహించిన నెట్,జె.ఆర్.ఎఫ్. పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణుడు అయ్యాడు. ఇటీవల తెలంగాణ గవర్నమెంట్ నిర్వహించిన పోటీ పరీక్షలలో ఒకే సారి నాలుగు ఉద్యోగాలు సాధించిన ఆయన నిర్మల్ జిల్లాలోని హాత్మ జ్యోతి బాపులే కళాశాల డిగ్రీలెక్చరర్ గా ఉద్యోగం పొందారు. ఈయన డాక్టర్ భూక్య తిరుపతి పర్యవేక్షణలో తన పరిశోధన కొనసాగించారు.కామెర పురుషోత్తం 'డాక్టరేట్' పొందిన సందర్భంగా తల్లిదండ్రులు, గురువులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, పిల్లలు మర్రి రాములు, ఆచార్య గోనా నాయక్, పవన్ కుమార్ అధ్యాపకులు, బంధుమిత్రులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.



# పారదర్శకంగా డిజిటల్ కార్డుల సర్వే నిర్వహించాలి

**ఇచ్చోడ, గుడిహత్నూర్ తదితర మండలాల్లో సర్వే నమోదును పరిశీలించిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా - తప్పులు దొర్లకుండా సర్వే చేయాలని సిబ్బందికి ఆదేశం**






**ఇచ్చోడ, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
పారదర్శకంగా ఫ్యామిలి డిజిటల్ కార్డు సర్వేను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం మండలంలోని అడెగాం (బి) గ్రామంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను ఆయన పరిశీలించారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా అడెగాం (బి) గ్రామంలో నిర్వహిస్తున్న సర్వే వివరాలను అధికారులను అడిగితెలుసుకున్నారు. ఫ్యామిలి డిజిటల్ కార్డుసర్వేను ఎలాంటితప్పులు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, కుటుంబసభ్యుల పూర్తి వివరాలతో పాటు వారిస్థితి గతులను సర్వేలో క్రోడికరించి పూర్తిచేయాలని ఆదేశించారు. తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీఓలక్ష్మణ్, మాజీ జడ్పీటీసీసభ్యురాలు కదం సుభద్రబాయి బాబారావ్ పాటిల్ తోపాటు ఆర్ఐ హుస్సేన్, గ్రామస్థులున్నారు.

**గుడిహత్నూర్ మండలంలో...**
ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ల జారీ కోసం పైలెట్ ప్రాజెక్టులో భాగంగా గుడిహత్నూరు మండలం గోండు హర్కాపూర్ గ్రామంలో అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను రెండవ రోజు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. గుడిహత్నూర్ మండలంలోని గోండు హర్కాపూర్ గ్రామంలో రెండవ రోజు నిర్వహిస్తున్న డిజిటల్ కార్డ్ జారీ పైలెట్ ప్రాజెక్టు ప్రోగ్రాం క్రింద చేపడుతున్న ఇంటింటి సర్వేలో భాగంగా కలెక్టర్ అధికారుల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పైలెట్ ప్రాజెక్టు ప్రోగ్రాంలో ప్రతీ కుటుంబానికి సంబంధించిన వివరాలు తప్పులు లేకుండా ఇచ్చిన ఫార్మట్‌లో నమోదు చేయాలని, ఇంటి యజమానిగా మహిళా పేరు ఉండాలని, కుటుంబ సభ్యుల పేర్లు కూడా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మొబైల్ ఫోన్‌లో ఫొటో తీసుకోవాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసే క్రమంలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. సర్వేలో ఆయన వెంట తహసీల్దార్ కవిత రెడ్డి, ఎంపీడీవో, సిబ్బంది పాల్గొన్నారు.

# దేవపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ

**పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ ఉండాలి - పోలీస్ కమిషనర్ శ్రీనివాస్**




**కాసిపేట, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల, ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం బెల్లంపల్లి సబ్ డివిజన్ మందమరి సర్కిల్ పరిధిలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఈ సందర్భంగాపోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు,నిర్వహిస్తున్న పనితీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు, స్థానికంగా ఉండే ప్రజల, ఫ్యాక్టరీ, కాలనీ, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, ట్రాఫిక్ సమస్యలు, లా అండ్ ఆర్డర్ సమస్యలు, క్రైమ్ నియంత్రణ చర్యలు, సీసీ కెమెరాల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో ఒక ఇన్ఫర్మేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, ప్రజలు,యువతతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఏదైనా సమాచారం వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లాలని సూచించారు. యువత భవిష్యత్తు కోసం, ఉద్యోగాల కోసం ప్రయత్నం చేసే వారికి పోలీస్ పక్షాన ఎప్పుడూ అండగా ఉండాలని అన్నారు. బ్లూ కోర్ట్ సిబ్బంది డయల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి స్థలానికి త్వరగా చేరుకోవాలని సూచించారు. అక్కడ పరిస్థితి కంట్రోల్ కానప్పుడు వెంటనే ఎస్ఐ, లేక సిబ్బందికి సమాచారం అందించి వెంటనే పిలిపించుకోవాలని అన్నారు. బ్లూ కోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, ఫిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి, మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, దేవపూర్ ఎస్ఐ ఆంజనేయులు ఉన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**లోకేశ్వరం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
సీజనల్ వ్యాధుల నివారణకు ఇంటి ఆవరణ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీఓ సోలమన్ రాజ్ కోరారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా లోకేశ్వరంతో పాటు మన్మద్ ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డుల్లో పర్యటించి పాత కుండలు, టైర్లలో నిల్వ ఉన్న నీటిని సిబ్బందితో పారబోయించారు. ఇంటి పరిసరాల్లో మురుగు గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి మాధవి, వినయ్ సాయి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## లే-అవుట్ల క్రమబద్ధీకరణ

# ప్రక్రియను వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో అనుమతి లేని లే అవుట్ల క్రమబద్దీకరణ (ఎల్.ఆర్.ఎస్.) ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, పట్టణ ప్రణాళిక అధికారి, డి.టి.సి.పి. అధికారి బి. సంపత్, నీటి పారుదల శాఖ ఎ.ఈ.ఈ., రెవెన్యూ శాఖ ఆర్.ఐ.లతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. - 2020 పథకంలో అనుమతి లేని లే-అవుట్ల క్రమబద్దీకరణ కోసం అందిన దరఖాస్తులను రికార్డులు సరి చూసి క్షేత్రస్థాయిలో సదరు ప్లాట్ల భౌగోళిక స్థితిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిషేధిత, ప్రభుత్వ భూములు, చెరువు శిఖం, వాగుల సంబంధిత భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని, దరఖాస్తు సంబంధిత ప్లాట్ ఈ అంశాల పరిధిలో ఉన్నట్లయితే నిబంధనల ప్రకారం దరఖాస్తును తిరస్కరించి దరఖాస్తుదారుడికి సమాచారం అందించాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళినప్పుడు దరఖాస్తుదారుడికి సమాచారం అందించి దరఖాస్తు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించాలని తెలిపారు. నీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో నాలాలు, ఎఫ్.టి.ఎల్. బఫర్ జోన్లను పరిశీలించడం జరుగుతుందని, వీటి సమీపంలోని ప్లాట్లకు దరఖాస్తులను పరిశీలించి నిబంధనలకు లోబడి నిరభ్యంతర పత్రాలు (నో-అబ్జక్షన్) జారీ చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. పథకంలో అందిన దరఖాస్తులకు సంబంధించిన భూముల సర్వే నంబర్ ప్రకారం రికార్డులు, మ్యాప్లు సరి చూసుకొని తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక


PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

### నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకే

# న్యూ ఇండియాలిటరసీ కార్యక్రమం





**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం (నవభారత సాక్షరత) న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం కార్యక్రమాన్ని రూపొందించిందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డిప్యూటీ డైరెక్టర్ వయోజన విద్యా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం సమావేశంలో సాయన్న, మేప్మ మమత, జిల్లా వైద్యాధికారి కృష్ణ, విద్యాశాఖ ద్వారా సుధాకర్, మున్సిపల్ కమిషనర్ ఖమర్, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ 15 ఏళ్లు పై బడిన నిరక్షరాస్యులను గుర్తించి ఐదు దశల్లో వారికి శిక్షణా ఇచ్చి, అక్షరాస్యులుగా తీర్చిదిద్ది ఉపాధి పొందేలా చేయడమే ముఖ్య ఉద్దేశమనిన్నారు. జిల్లాలో 18051 మంది లక్ష్యం కాగా ఇందులో పురుషులు 7220, స్త్రీలు 10,831 మంది ఉన్నారని, వాలంటరీ లర్నర్స్ డి-టైల్స్ 10 రోజుల్లో గుర్తించి వారికి ఒక రోజు శిక్షణ ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా భోదనాభ్యాస సామగ్రిని సిద్ధం చేయడం జరుగుతున్నదని, స్వయం సహాయక సంఘాలు, ఐకెపి మహిళలు, ఐసిడి ఎస్ లబ్దిదారులు, మున్సిపాలిటీలో, ఉపాధి హామీ కూలీలకు ఇందులో ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తిగా స్వచ్ఛందంగా స్థానిక వాలంటీర్ల ద్వారా అమలు కానున్నదని, గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, ఇద్దరు ఉపాధ్యాయుల సహకారంతో వాలంటీర్ల ద్వారా వయోజనులకు సాయంత్రం వేళలో అక్షరాస్యతను అందించనున్నారని తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వారా విద్యార్థులను వాలంటీర్లుగా పనిచేయడానికి అక్షరాస్యత లేని మహిళలను గుర్తించడానికి అంగన్వాడీ టీచర్లు, ఆయాలను నియమించడం జరిగిందన్నారు. వైద్యశాఖ ద్వారా ఆశ వర్కర్లు అందరిని వాలంటీర్లుగా చేర్చడం, మెప్మ, మున్సిపల్ ద్వారా పట్టణ ప్రగతి సర్వేలో గుర్తించిన వివరాలు, పంచాయతీ ద్వారా లెర్నింగ్ కేంద్రాలలో నమోదు చేయడానికి పల్లె ప్రగతి సర్వేలో గుర్తించిన వివరాలు వారం, పది రోజుల్లో గుర్తించి నివేదిక సమర్పించాలని ఈ సందర్భంగా సూచించారు.

# కొలువుదీరిన దుర్గ అమ్మవారు




**జన్నారం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** మండలంలో దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గాదేవి నవరాత్రులు ప్రారంభమయ్యాయి మండల కేంద్రంలోని పాత జయరాని పాఠశాల యందు, మండలంలోని పలు గ్రామాలైన ఇంధన్ పల్లి బాదం పెల్లి గ్రామాలలో దుర్గాదేవిని ప్రతిష్టించారు. దుర్గా అమ్మవారిని బాలా త్రిపుర సుందరి అవతారంలోనూ, ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు నవ దుర్గా సేవా సమితి వారు భవానీ దీక్షలు తీసుకున్నారు శుక్రవారం రోజున గాయత్రీ మాత అవతారంలోను ప్రత్యేకంగా అలంకరించారు. నవదుర్గ సేవా సమితి, వేద పండితుల ఆధ్వర్యంలో ఉదయం నుండి అమ్మవారికి అభిషేకాలు అర్చనలు హెూమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ అమ్మవారిని తొమ్మిది రోజులలో 9 రూపాల్లో అలంకరణ జరుగుతుందని తెలిపారు భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించిఅమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో నవదుర్గ సేవా సమితి సభ్యులు, వేద పండితులు ప్రజలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో ప్రశాంతత

### మండపం నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**ఇచ్చోడ, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** నేరడిగొండ మండలంలోని చిన్న బుగ్గరాం గ్రామంలోని శ్రీ జగదాంబ దేవి, సేవాలాల్ మహరాజ్ ఆలయం వద్ద రూ. 12 లక్షలతో నిర్మించనున్న నూతన మండపం నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శుక్రవారం భూమి పూజ చేశారు. ముందుగా బంజారా సాంప్రదాయ ప్రకారం ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# సీపీఐ(ఎం) జిల్లాస్థాయి మహాసభను విజయవంతం చేయండి

### సీపీఐ(ఎం) జన్నారం మండల కార్యదర్శి కనికరం అశోక్



**జన్నారం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** ఈనెల 29, 30 తేదీలలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా మందమర్రి కేంద్రంలో నిర్వహించే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జన్నారం మండల కార్యదర్శి కనికారం అశోక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జిల్లా మహాసభలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేసేదే సీపీఐ(ఎం) పార్టీ అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఈ సభలో ఎండ కట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తామన్నారు. మందమర్రిలో నిర్వహించే ఆ సభను సీపీఐ(ఎం) పార్టీ శ్రేయోభిలాషులు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కూకటికారి బుచ్చయ్య కొండ గొర్ల లింగన్న గుడ్ల రాజన్న, దాసంల రాజన్న, రాజమౌళి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల సంక్షేమం కోసం

## బీఎంఎస్ పని చేస్తుంది



**శ్రీరాంపూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** బొగ్గు గని కార్మికుల హక్కుల సాధన, సంక్షేమం కోసం బిఎంఎస్ యూనియన్ ఎల్లవేళలా పనిచేస్తుందని అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. శుక్రవారం శ్రీరాంపూర్ ప్రాంతంలోని బి ఎం ఎస్ కార్యాలయంలో ఏరియా ఉపాధ్యక్షులు నాతాడు శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, భవిష్యనిధి లో జరిగిన రూ. 1000 కోట్ల కుంభకోణాన్ని సిబిఐ ద్వారా విచారణ జరిపించి బాధ్యుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాలు రూ.4701 కోట్లలో 33% రూ.1551.33 కోట్లను కార్మికులకు పంచేలాచర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం యూనియన్ కార్యకలాపాలకు ఆకర్షితులైన కిషోర్, కిషన్, సంపత్, కుమార్, సంతోష్, రమేష్, రవీందర్ వెంకటేష్ లకు కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్, శ్రీనివాస్, రమేష్, రామకృష్ణ, తిరుపతి, మహేందర్, రాజు పాల్గొన్నారు.

### ఎల్ఆర్ఎస్ దరఖాస్తు చేసిన వారు

## వెరిఫికేషన్ చేసుకోవాలి

**జన్నారం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** రేండ్లగూడ గ్రామపంచాయతీ పరిధిలో ఎల్ఆర్ఎస్ అప్లై చేసుకున్న వారు ఎల్ఆర్ఎస్ వెరిఫికేషఽ కు రావాలని ఆ గ్రామ కార్యదర్శి లకావత్ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. వచ్చేటప్పుడు ల్యాండ్ డాక్యుమెంట్స్, ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ ఫామ్, తీసుకొని రావాలని వారు తెలిపారు.



## పండుగలను సంతోషంగా జరుపుకోవాలి..

### కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

**కాగజ్‌నగర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** బతుకమ్మ పండుగను మహిళలందరూ సంతోషంగా జరుపుకోవాలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలంలో గల కోయవాగు, చింతగూడ ప్రాంతాలలో సద్దుల బతుకమ్మ నిమజ్జన స్థలాన్ని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతిలో లభించే పూలను దేవుడిగా కొలిచే సంప్రదాయ వేడుక బతుకమ్మ పండుగ అని, ఈ పండుగను మహిళలు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని, ఇందుకు గాను పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పట్టణంలోని ఎస్.పి.ఎం. గ్రౌండ్, త్రిశూల్ పహాడ్ వద్ద దసరా పండుగ రోజున నిర్వహించనున్న రావణ దహనం చేయు స్థలాలను పరిశీలించి, అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారుల ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సీబీయుడి యాప్‌ను

## స్వాధినియోగం చేసుకోవాలి

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ఆర్ఓడబ్ల్యూ, డీఎల్‌సీ కేబుల్ ఎక్సవేషన్స్ సీబీయుడి కాల్ బిఫోర్ యు డిగ్ మొబైల్ యాప్ పైన కేబుల్ ఎక్సవేషన్స్ తవ్వడం వాటి అనుమతులతో అన్నిటెలికాం అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిపార్ట్ మెంట్ అఫ్ టెలికమ్యూనికేషన్ సిబియుడి యాప్‌ను అందరూ రిజిస్ట్రేషన్ చేసుకుని ఉపయోగించుకోవాలని అన్నారు. అటవీ శాఖలో ఉన్న పారెస్టు పర్మిషన్ కోసం పెండింగ్‌లో ఉన్నమిషన్ భగీరథ పైప్‌లైన్ డ్షమేజ్ కొతత్ రహదారులు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఇరిగేషన్ ఎస్ఇ సురేష్, ఫైబర్ జిల్లా మేనేజర్ భరత్ చంద్ర, ఇడిఎం రవీందర్, ఆర్అండ్‌బి డిజిఎం, పిఆర్ విద్యుత్ అటవీశాఖ అధికారులు మున్సిపల్ కమిషనర్ తదితరులున్నారు.



## దుర్గాదేవి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కాగజ్‌నగర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో గల దుర్గాదేవి మండపాన్ని సందర్శించి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న సిర్పూర్ శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిర్సింగుల తిరుపతి, మొండి, శ్రీనివాస్, ఆత్మారాం, రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## మా ఇంటి వంట.. మన అంగన్వాడీ ఇంట

**లోకేశ్వరం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంతో పాటు, మన్మద్ గ్రామంలో మా ఇంటి వంట మన అంగన్వాడీ ఇంట కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో పిల్లలకు పోషకాహారం పులిహోర అరటిపండు పల్లి పట్టి గుడ్డు అందించారు. మండలంలో ప్రతీ శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని ఎపియం ఆర్ల మల్లేష్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ సోలమన్ రాజ్, సీసీలు మహేందర్, సుకుమార్, వివోఏలు పంచాయతీ సెక్రెటరీ మాధవి, వినయ్ అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యం

**ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్**

**జన్నారం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

గ్రామాల అభివృద్ధి బీజేపీ పార్టీతోనే సాధ్యమని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో పార్టీ సభ్యత్వాన్ని ఎంపీ, ఖానాపూర్ సభ్యత్వ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కాంగ్రెస్ పాలనలో విసిగిపోయారన్నారు. ప్రస్తుతం ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారని, బీజేపీతోనే అన్ని సాధ్యమని ఆయన చెప్పారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చాలా మంచి పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఆదరణ పొందేలాగా చూడాలని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే సభ్యత్వాలు చురుగ్గా చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు జి.మధుసూదన్ రావు, జిల్లా కార్యదర్శి కొంతం శంకరయ్య, ఎస్టీ మోర్చాజిల్లా అధ్యక్షుడు బద్రీనాయక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గాజుల దేవేందర్, మాజీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు బెదద గోపాల్, యువజన అధ్యక్షుడు ముదుగు ప్రవీణ్, మాజీ మండల అధ్యక్షులు వీరచారి గోలిచందు, టౌన్ అధ్యక్షుడు రాగుల సూర్యం, నేతలు అప్పాల జలపతి, జగన్, పవన్ యాదవ్ వేయికండ్ల రవి, గోపాల్, రవి నాయక్, బోడ తిరుపతి, ముక్కెర మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం విక్రయంలో రైతులు దళారులను నమ్మిమోసపోవద్దు

**సోయా సాయా కొనుగోలు**

**కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**ఇచ్చోడ, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

బోథ్ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోయా కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను సన్మానించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పంటను విక్రయించాలన్నారు. ప్రభుత్వం ధర క్వింటాలుకు రూ. 4895 ప్రకటించిందని అన్నారు. మార్కెట్ యార్డుకు వచ్చే రైతుల కోసం అధికారులు నీళ్లు, భోజనం వసతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్, మార్కుఫెడ్ అధికారులతో పాటు పాటు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోషకాహారం అందించాలి

**అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**



**ఇచ్చోడ, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలంలోని ఆడేగాం (బి) అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రిజిష్టర్‌లు, రికార్డులు, వంట గదిని, కిచెన్ గార్డెన్‌ను ఆయన పరిశీలించారు. చిన్నారులకు తెలుగు, ఇంగ్లీష్ లో రాయడం, మాట్లాడడం నేర్పించాలని, నాణ్యతతో కూడిన పోషకాహారాన్ని మెనూ ప్రకారం అందించాలని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.



పేకాట స్థావరంపై

## పోలీసుల దాడి

**ఐదుగురిపై కేసు నమోదు..**

**బెజ్జూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలంలో శుక్రవారం పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి నిర్వహించారు. పక్కా సమాచారం మేరకు కౌటాల సీఐ ముత్యం రమేష్ ఆధ్వర్యంలో పెంచికల్‌పేట ఎస్సై కొమురయ్యలు పేకాట స్థావరంపై దాడి చేసి, పేకాట ఆడుతున్న బండి ప్రభాకర్, చిలువేరు భాస్కర్, దాసరి చంద్రమౌళి, గణపురం శ్రీకాంత్, రామగోని శంకర్ గౌడ్ లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పేకాట ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.9140, రెండు ద్విచక్ర వాహనాలు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## హత్య కేసులో ఇద్దరి అరెస్ట్

**మంచిర్యాల, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మేదరివాడలో ఇటీవల చింతం విజయలక్ష్మి హత్య కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసనట్లు ఏసిపి ప్రకాష్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఐ బన్సీలాల్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఆస్తి పంపకాల విషయంలో హత్యకు పాల్పడిన చింత శ్రీకాంత్, లక్ష్మిలను రైల్వేస్టేషన్‌లో అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు.

ఘనంగా ప్రెషర్స్ డే,

## బతుకమ్మ సంబరాలు

**లోకేశ్వరం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ, మోడర్న్ దుస్తుల్లో హాజరయ్యారు. ఈ క్రమంలో వారు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. జూనియర్లు, సీనియర్లు తేడా లేకుండా అందరూ కలిసి చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో చదువుకొని ఇటీవల వెలువడిన ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు సాధించిన బుల్లొల్ల విజయ్ కుమార్, అక్షయ్ కుమార్ లను కలశాల అధ్యాపకుల బృందం ఘనంగా సన్మానించారు. అనంతరం బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు గునుగు, తంగేడు, బంతి పూలతో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి కలశాల ప్రాంగణంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బతుకమ్మ పాటలకు అధ్యాపకులు విద్యార్థులతో కలిసి నృత్యాలు చేశారు. బతుకమ్మలను స్థానికంగ ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు.



ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

MOVIE TIME
ప్రభాత సమాచారం

# రేపే మట్కా టీజర్ లాంచ్..



టాలీవుడ్ హీరో వరుణ్ తేజ్ కాంపౌండ్ నుంచి వస్తున్న చిత్రం మట్కా. పలాస 1978 ఫేం కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్లుగా నటిస్తున్నారు. వరుణ్ తేజ్ సూట్‌లో సూపర్ స్టైలిష్‌గా సిగరెట్ తాగుతూ.. మెట్లు దిగుతూ వస్తోన్న పోస్టర్ షేర్ చేస్తూ.. ఈ చిత్రాన్ని నవంబర్ 14న గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం మట్కా టీజర్ లాంచ్ డేట్, స్థలంపై క్లారిటీ ఇచ్చారు. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను శనివారం నిర్వహించ నున్నారు. విజయవాడ రాజ్ యువరాజ్ సెంటర్‌లోని జీ3 థియేటర్‌లో టీజర్‌ను లాంచ్ చేస్తున్నట్టు తెలియజేశారు. వరుణ్ తేజ్ సోఫాపై కూర్చొని స్టైలిష్‌గా సిగరెట్ తాగుతున్న లుక్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. మట్కా కోసం మేకర్స్ ఇప్పటికే 1980 బ్యాక్‌డ్రాప్ వైజాగ్ లొకేషన్స్ రీక్రియేట్ చేయగా.. దీనికి సంబంధించిన స్పెషల్ గ్లింప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.




## జనవరిలోనే విశ్వంభర..!

**పద్మవిభూషణ్**, మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవ ేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రస్తుతం ఈ సినిమాలో రెండు సాంగ్స్ షూటింగ్ మినహా అంతా పూర్తయినట్లు తెలుస్తోంది. ఇవి కూడా త్వరలోనే పూర్తి చేసి ఈ జనవరిలోనే సినిమాను దింపే సన్నాహాలు మేకర్స్ చేస్తున్నట్లుగా సమాచారం అందింది. మరోవైపు డబ్బింగ్ పనులు మొదలు పెట్టిన ఈ సినిమా శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులకు రెడీ అవుతుంది.

# నవ్వించే స్వాగ్..



**హీరో శ్రీవిష్ణు** నటించిన లేటెస్ట్ మూవీ 'స్వాగ్'. ఈ సినిమాను దర్శకుడు హసిత్ గోలి డైరెక్ట్ చేయగా, పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు శుక్రవారం వచ్చింది. మరి ప్రేక్షకులను ఈ సినిమా ఏ మేరకు మెప్పించిందో సమీక్షలోకి వెళ్లి తెలుసుకుందాం..

**ఎలా ఉందంటే..**
శ్వాగణిక వంశానికి చెందిన 'రాజు' ఫ్యామిలీ కథ దగ్గర నుంచి, పోలీస్ ఆఫీసర్ భవభూతి సోలో ట్రాక్ తో పాటు సింగ లవ్ స్టోరీ వరకూ చాలా పాత్రల మధ్య నడిచిన ఈ డ్రామాలో ఫన్ ఎలిమెంట్స్ బాగున్నాయి. మొత్తానికి ఎంటర్టైనింగ్ మోడ్ లో సాగిన ఈ ఫిల్మ్ లో గుడ్ మెసేజ్ తో పాటు కొన్ని బరువైన ఎమోషన్స్ కూడా ఉన్నాయి. ముఖ్యంగా శ్రీవిష్ణు చేసిన ఐదు పాత్రలు , వాటి చిత్రీకరణ అలాగే ఆయా పాత్రల గెటప్స్ అండ్ సెటప్ బాగున్నాయి. పైగా, సినిమాలో శ్వాగణిక వంశానికి చెందిన థీమ్ కూడా బాగుంది. అయితే ఈ స్వాగ్ కథా నేపథ్యం, అలాగే నటీనటుల పనితీరు బాగున్నా.. కథనం విషయంలో మాత్రం దర్శకుడు హసిత్ గోలి ఇంట్రెస్ట్ కలిగించలేక పోయారు. ముఖ్యంగా శ్వాగణిక వంశానికి చెందిన వారసత్వం చుట్టూ సాగే డ్రామాలో రిపీటెడ్ సీన్స్ ఎక్కువైపోయాయి. మొత్తంగా 'స్వాగ్' సినిమాలో కొన్ని ఫన్ ఎలిమెంట్స్ మాత్రమే కనెక్ట్ అవుతాయి.

**ఇది కథ..**
శ్వాగణిక వంశానికి చెందిన రాజు కుటుంబానికి చెందిన వారసత్వానికి సంబంధించి ఈ కథ సాగుతుంది. పోలీస్ ఆఫీసర్ భవభూతి (శ్రీ విష్ణు) అనుబంధం లేని ఓ మొరటి మనిషి. తనను వదిలి వెళ్లిపోయిన భార్యనే తలుచుకుంటూ రాక్షసంగా బతుకుతూ ఉంటాడు. మరోవైపు అనుభూతి (రీతూ వర్మ) ఆడవారి అస్తిత్వం కోసం పట్టుదలగా ఉంటుంది. ఆడవారి పెత్తనమే ఉండాలనేది ఆమె అభిమతం. ఈ మధ్యలో సింగ (యంగ్ శ్రీ విష్ణు) కథ ఏమిటి ?, రీల్స్ చేస్తూ వ్యూస్ కోసం అతను పడిన పాట్లు ఏమిటి..?, తండ్రి ఎవరో తెలియని అతని జీవితంలోకి ఈ శ్వాగణిక వంశం ఎలా వచ్చింది ?, సింగ తల్లి రేవతి (మీరా జాస్మిన్) పాత్ర ఏమిటి ?, ఈ మొత్తం కథలో శ్వాగణిక వంశానికి చెందిన వారసుడు ఎవరు ?, ఆ వారసత్వం కోసం ఎవరు ఎలాంటి ప్రయత్నాలు చేశారు..? అనే ములపుల కథ తెలియాలంటే థియేటర్ కు వెళ్లాల్సిందే..




## దసరా ఆఫర్.. మత్తువదలరా-2

రితేశ్ రానా దర్శకత్వంలో క్రైం కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన సీక్వెల్ ప్రాజెక్ట్ మత్తు వదలరా-2. శ్రీ సింహా, సత్య కాంబినేషన్‌లో వచ్చిన ఈ మూవీలో జాతి రత్నాలు ఫేం ఫరియా అబ్దుల్లా ఫీ మేల్ లీడ్ రోల్ పోషించింది. సెప్టెంబర్ 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రానికి మంచి స్పందన వచ్చింది. అయితే మూవీ టీం దసరా పండుగను క్యాష్ చేసుకునేందుకు సరికొత్త నిర్ణయం తీసుకున్నారు. మత్తవదలరా 2 చిత్రాన్ని ఇక రూ.112 టికెట్‌కే వీక్షించవచ్చంటూ మూవీ లవర్స్ కోసం షేర్ చేశారు. ఈ దసరా సెలవులకు కుటుంబంతో కలిసి ఉల్లాసభరితమైన వినోదాన్ని ఆస్వాదించండి.. అంటూ విడుదల చేసిన మత్త వదలరా-2 కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది.

ప్రభాత సమాచారం
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY
07 | శనివారం । 5 అక్టోబర్ । 2024
https: epaper.prabhathasamacharam.com





# అమ్మలగన్నమ్మ అడెల్లి మహా పోచమ్మ

- నేడు, రేపు గంగ నీళ్ల జాతర
- జాతరకు ముస్తాబైన ఆలయ ప్రాంగణం
- అడెల్లి మహా పోచమ్మ ఆలయ చరిత్ర ఘనం
- ఆదాయం పెరిగినా సౌకర్యాలు అంతంతే..

**సారంగాపూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం, అడెల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహా పోచమ్మ ఆలయం మరో పర్యటక కేంద్రంగా విరాజిల్లుతుంది. ఆలయం సమీపంలో సహ్యాద్రి పర్వతాలకు అనుకొని ఉంది. ఈ ఆలయం రెండు వేల సంవత్సరాల కింద వెలిసినట్టు ఆలయ పూజారులు పేర్కొంటున్నారు. ప్రతి యేటా అమావాస్య తర్వాత దసరాకు ముందు వచ్చే శనివారం, ఆదివారాల్లో రెండు రోజుల పాటు గంగా నీళ్ల జాతర నిర్వహిస్తారు.

**మహా పోచమ్మ దేవాలయం గంగనీళ్ళ జాతర..**
నేడు ప్రారంభమై ఆదివారం సాయంత్రంతో ముగుస్తుంది. పోచమ్మ దేవాలయం నుంచి శనివారం ఉదయం పాదయాత్ర ప్రారంభించి, వివిధ గ్రామాల గుండా అడెల్లి, సారంగాపూర్, యాకరపల్లె, వంజర్, ప్యారమూర్, మాడేగాం, దిలావర్‌పూర్, బన్సపెల్లి, కంజర్, మల్లాపూర్ మీదుగా సాంగ్వి గ్రామంలోని గోదావరి నది తీరాన రాత్రి బస చేసి, మరుసటి రోజు ఆదివారం రోజున ఉదయం 5గంటలకు నదిలో శ్రీ అమ్మవారి ఆభరణములను శుద్ధి చేసి, గోదావరి జలాలతో సేవాదారులు, భక్తులు గోదావరి నదిలో స్నానాలు ఆచరించి, తిరుగు ప్రయాణం పాదయాత్రగా భాజా భజంత్రీలతో ఉదయం ప్రారంభమై వెళ్లిన గ్రామాల మీదుగా అడెల్లి మహా పోచమ్మ ఆలయానికి చేరుకుంటారు. దారి పొడువునా గ్రామగ్రామాన భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఆలయంలో అమ్మవారికి గోదావరి జలాలతో అభిషేకం చేసి, పట్టు వస్త్రాలు ఆభరణాలు అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను అందజే స్తారు. భక్తుల సౌకర్యార్థం నిర్మల్, భైంసా డిపోల నుంచి అడెల్లి దేవాలయం వరకు బస్సు సౌకర్యం కల్పిస్తారు.

**జాతరలో భక్తుల తాకిడి ఎక్కువ...**
ఈ జాతర రోజుల్లో లక్షల్లో భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారు. జాతర ముగిశాక సంవత్సరం పొడవునా ప్రతి ఆదివారం వేలాది సంఖ్యలో భక్తులు వచ్చి కోనేటి నీటితో స్నానాలు చేసి భక్తిశ్రద్ధలతో చక్కెర బెల్లంతో బోనాలు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం నూతన వస్త్రాలు సమర్పించి, కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేస్తారు.

**కొనసాగుతున్న ఆలయ పునర్నిర్మాణం...**
దేవాదాయ శాఖ రూ.6 కోట్లతో నిధులతో కృష్ణ శిలలతో ఆలయాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. మూడు నెలల్లో నూతన అయాలంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన ఆలయ ప్రారంభోత్సవం జరగనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం పోచమ్మదేవి బాల ఆలయంలో పూజలందుకుంటోంది. బాల ఆలయాన్ని అధికారులు సర్వాంగా సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా మహారాష్ట్రలోని నాందేడ్, నాగపూర్, ముంబాయి పట్టణాల నుండి, చత్తీసఘడ్ రాష్ట్రం నుంచి యాత్రికులు ప్రత్యేక వాహనాల్లో అధిక సంఖ్యలో ప్రతి ఆదివారం వస్తూ ఉంటారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లను చేశారు. ఆలయానికి ప్రతి ఆదివారం నిర్మల్, బైంసా డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుస్తాయి. అలాగే ఆదిలాబాద్ జిల్లా భోథ్ నుంచి అడెల్లి ఆలయానికి నూతనంగా రోడ్డు పూర్తయింది. అక్కడి నుంచి ప్రత్యేక వాహనాల్లో వచ్చి ఉదయం నుండే కోనేటి నీటితో స్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు.

**ఆలయానికి వివిధ రూపాల్లో ఆదాయం...**
తలనీలాలు, వసతిగృహాలు, దర్శన్, కొబ్బరికాయ టికెట్ల రూపంలో రూ.60 లక్షలు, వ్యాపార దుకాణం టెండర్ల ద్వారా రూ.60 లక్షలు, హుండీ ఆదాయం రూ.60 లక్షలు మొత్తం రూ.1 కోటి 80 లక్షలు ఆదాయం చేకూరుతుంది.

**ఆదాయం పెరిగినా సౌకర్యాలు అంతంత మాత్రమే..**
ఆలయం వద్ద అటవీ అధికారులు ఏర్పాటు చేసిన నందన వనంలోకి భక్తులను అనుమతించాలి. దీంతో పచ్చని చెట్లకింద వంటలు చేసుకొని వెళ్లేందుకు వీలుగా ఉంటుంది.

**యేటా పెరుగుతున్న భక్తుల సంఖ్య..**
భక్తుల సౌకర్యార్థం బస్టాండ్ ఏర్పాటు చేయడంతో పాటు ఆలయ సమీపంలో పార్కింగ్ ఏర్పాటు చేయాలి. వేసవి కాలంలో వచ్చి భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వారికి తాగునీటి వసతి, వసతి గృహాలు సరిపడక, భక్తులు ప్రయివేటు వ్యక్తులు నిర్మించిన అద్దె వసతి గృహాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆలయానికి వచ్చే ఆదాయానికి గండిపడుతోంది. ఆలయ సమీపంలో సులాబ్ కాంప్లెక్స్‌లు ఉన్నందున ముఖ్యంగా మహిళలకు ఇబ్బందిగా ఉంది. యుద్ధ ప్రతిపాదికన సులబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## దేశా సమగ్రత కోసం బీజేపీ సభ్యత్వ నమోదు



జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు ఎమ్మెల్సీ ఎలక్షన్స్ మన్ కి బాత్ కార్యక్రమా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా వక్తగా వ్యవహరించారు. జిల్లా ఇన్చార్జి అశోక్ ముస్తాపూర్ గాడ్లో పాల్గొన్నారు. ముందుగా నూతన కార్యాలయానికి కొబ్బరికాయ కొట్టి తాత్కాలికంగా ప్రారంభించారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమన్ని నిర్వహించారు. సభ్యత్వ నమోదు ప్రతి ఒక్క బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు భాధ్యతగా తీసుకొని ప్రతి బూతులో సభ్యత్వాన్ని చేయించాలని అన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలు మరియు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రతి ఒక్కదానిపై ఈ సభ్యత్వ కార్యక్రమం ప్రభావం పడుతుందని కాబట్టి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, చెర్ల మురలీధర్ ,రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మల్లికార్జున్, యాదవ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాళిదాసు, ముజేందర్, ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొట్నాక్ విజయ్, ఎమ్మెల్సీ టీచర్ ఎలక్షన్స్ జిల్లా ఇన్చార్జి అన్నపూర్ణ, సుదర్శన్ గౌడ్, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ జిల్లా ఇన్చార్జి వీరభద్ర చారి, సభ్యత నమోదు జిల్లా ఇన్చార్జి అరుణోయ, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తు అశోక్, విశాల్ కాంద్రే ,చంన్కపూరి గణపతి ,జిల్లా అధికార ప్రతినిధి సమీర్ గుప్త ,జిల్లా సెక్రెటరీ రాజేందర్ గౌడ్, అత్రం మనోహర్, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, మోర్చాల జిల్లా అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు, సభ్యత్ నమోదు ప్రాముక్ ,సహ ప్రాముక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ వీసీపై గళమెత్తిన ఓయూ విద్యార్థి

వీసీపై త్రీవమైన ఆరోపణలు



**ముథోల్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
బాసర ట్రిపుల్ ఐటీ వీసీ వెంకటరమణ అవినీతి, అక్రమాలపై ముథోల్ ప్రాంతానికి చెందిన ఓయు విద్యార్థి నాయకుడు సర్దార్ వినోద్ కుమార్ గళమెత్తారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ట్రిపుల్ ఐటీ వీసీ పాల్పడ్డ అవినీతి, అక్రమాలపై విరుచుకుపడ్డారు. శుక్రవారం ఆయన నవతెలంగాణతో ఫోన్ లో మాట్లాడారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్-2గా, బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జిగా విసిగా కొనసాగుతూ అనేక అవినీతి, అక్రమాలకు తెరలేపారని ఆరోపించారు. కనీస సీనియర్ ప్రొఫెసర్ అర్హత లేని వెంకటరమణను తన జోడు పదవుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. బాసర ట్రిపుల్ ఐటీని పరిరక్షించాలని కోరారు. అలాగే బాసర ట్రిపుల్ ఐటీ లో తనకు నచ్చిన వాళ్లకు అందాలం ఎక్కిస్తూ, నచ్చని వారికి, తనకు లొంగని వారికి లైంగిక వైదింపులకు గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తన అక్రమాలకు అడ్డు అదుపు లేని వెంకటరమణ నేడు ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా కొంతమంది ఉన్నత విద్యాశాఖ ముఖ్య అధికారులతో పాత సంబంధాలను నేర్పుతూ తన అక్రమాలను కప్పిపుచ్చుకుంటున్న తీరు దారు ణం అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి స్పందించకపోవడం సరికాదని పేర్కొ న్నారు. పదేళ్లుగా ఏనాడు పాఠం చెప్పని వెంకట రమణ పైరవీలతో పదవులు తెచ్చుకుంటూ ఉన్నత విద్యా మండలిలో ఏళ్లుగా, బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చా ర్జిగా గత రెండున్నరేళ్లుగా కొనసాగుతూ అనేక అక్ర మాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. అలాగే చేయని పనులకు నకిలీ బిల్లులు సృష్టించి, మెస్ కాంట్రాక్టర్ల గడువు ముగిసిన కూడా అదే కాంట్రాక్టర్లను కొనసాగి స్తున్నాడన్నారు. లక్షల జీతం తీసుకుంటూ ట్రిపుల్ ఐటీ లో అలవెన్సుల, పేరుతో లక్షలు క్లెయిమ్ చేస్తూన్నడని ఆరోపించారు. అవసరం లేకున్నా కొత్త కార్లు కొంటూ, తన ఇంటి అవసరాలకు వాడుకుంటున్నడని ఆయన ఆరోపించారు. పేద విద్యార్థులకు చెందాల్సిన యూనివర్సిటీ డబ్బులను ఆయన వ్యక్తిగ తానికి వాడుకుం టూ యూనివర్సిటీ ప్రతిష్టను మంటగలుపుతున్నదని విమర్శించారు. విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో విద్యార్థి పోరాటంను ఉధృతం చేస్తామన్నారు.

## ప్రాణం తీసిన కోడి కత్తి

**బెల్లంపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలో పందెంకోడి కత్తి ఓ వ్యక్తిని బలి తీసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది.. కన్నెపల్లి మండలం బొత్తపల్లి గ్రామానికి చెందిన బండి మదునయ్య(40) అనే వ్యక్తి పందెం కోడితో పోటీలకు వెళ్తుడు. గ్రామ శివారు పందెం కోడి పోటీల స్పాట్‌కు చేరువలో పందెం కోడకి కత్తి కడుతుండగా కోడికత్తి తన చేతికి తగలడంతో తీవ్ర గాయం అయింది.. గాయపడిన మదనయ్యను కుంటుంబ సభ్యులు వైద్యం కోసం హుటాహుటిన బెల్లంపల్లికి తీసుకొస్తున్న క్రమంలో రక్తస్రావం తీవ్రంగా జరిగింది.. మార్గమధ్యలోనే మృతి చెందాడు. ఇది ఇలా ఉండగా మధునయ్య మృతిపై కుటుంబ సభ్యులు భిన్న కథనాలు వినిపిస్తున్నాయి.. ఇంట్లో కోడిని కోస్తుండగా ప్రమాదవశాత్తు కత్తితో తీవ్ర గాయమైనట్లు తెలిపారు. ఈ మేరకు కన్నెపల్లి పోలీసులు మధనయ్య మృతిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిర్లక్ష్యపు డ్రైవింగ్ జీవితాన్ని మింగేస్తుంది

**రామగుండం సీపీ**




**బెల్లంపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

నిర్లక్ష్యం డ్రైవింగ్ జీవితాన్ని మింగేయడంతో పాటు తమ కుటుంబాల భవిష్యత్తును లేకుండా చేస్తుందని రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లోని అధికారుల వద్ద డ్రైవింగ్ విధులు, జనరల్ డ్యూటీ,బీడీ టీమ్, పీఎస్ఓ విధులు నిర్వహిస్తున్న 200 మంది పోలీస్ సిబ్బందికి బెల్లంపల్లి ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం సిపి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై డ్రైవర్‌కి పలు సూచనలు, సలహాలు, జాగ్రత్తలు వివరించారు. డ్రైవర్స్‌కి ప్రశంస పత్రాలు అందచేశారు. సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రైవర్స్ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి కండిషన్లో ఉంచుకోవాలని సూచించారు. సొంత వాహనంలా మంచి కండిషన్‌లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించాలన్నారు. అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ప్రజలకు పోలీసులు ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుందని వాపోయారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సమయం దొరికినప్పుడు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని,పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా డ్రైవర్లకు దిశా నిర్దేశం చేశారు.ఒక చిన్న నిర్లక్ష్యపు కారణం వల్ల ప్రమాదం సంభవించి వారి కుటుంబ భవిష్యత్తు రోడ్డు పాలవడం జరుగుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా పోలీస్ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం తథ్యమని సీపీ హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, బెల్లంపల్లి ఏసీబీ రవికుమార్, ఏఆర్ ఏసిపి సుందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఇద్దరు..

**జైపూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

చెన్నూరు పట్టణంలోని శన గకుంట చెరువు మత్తడి ధ్వంసం కేసులో ప్రధాన నిందితులైన చెన్నూరు మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన గిల్డా భర్త రాంలాల్‌గిల్డా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తుల సమ్మయ్యతోపాటు ఎన్నం బానయ్య లను అరెస్టు చేసినట్లు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం ఏసీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. చెరువు మత్తడిని గత నెల 16న జిలెటిన్ స్టిక్స్ అమర్చి ధ్వంసం చేశారన్నారు. ఈ కేసులో కౌన్సిలర్ పెం డ్యాల స్వర్ణలత భర్త లక్ష్మీనారాయణ, బీమ్ మధుకర్, రాసమల్ల శ్రీనివాస్, దానం నాగయ్యలను అరెస్ట్ చేశామన్నారు. వారిని విచారించగా చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని భూమిని కొనుగోలు చేసిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు రామ్‌లాల్‌గిల్డా, బత్తుల సమ్మయ్య, మంచాల రాజబాపు, నడిపెల్లి లక్ష్మణ్ రావు, ఉమేష్‌గిల్డా, లక్కం రాజబాపు, పెద్దింటి శ్రీని వాస్, పోగుల శేఖర్, ఇప్ప సంపత్, ఎన్నం బాన య్యలు పట్టణానికి చెందిన గొడిసెల బాపురెడ్డికి విక్రయించారన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉం డడంతో ఇరు పార్టీల మధ్య వివాదం ఏర్పడింద న్నారు. చెరువు మత్తడిని ధ్వంసం చేసేందుకు పథ కం రచించారన్నారు. రూ.4 లక్షల డీల్ కుదర్చుకోగా లక్ష్మీనారాయణ, మధుకర్, శ్రీనివాస్‌లకు రూ.2 లక్ష లు ఇచ్చారన్నారు. వీరు ఏసీసీ ప్రాంతానికి చెందిన దానం నాగయ్యతో కలిసి మత్తడిని పేల్చివేశారన్నారు.

# 'అన్యాయంగా అరెస్టులు వద్దు.. నిజా, నిజాలు తెలుసుకొని చర్యలు తీసుకోండి'

**భైంసా, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**



పట్టణానికి చెందిన పలువురు మహిళలు,హిందూ ధర్మ రక్షక సమితి సభ్యులు శుక్రవారం ఏఎస్పీ అవినాష్ కుమార్‌ని కలిశారు. అన్యాయాన్ని అడ్డుకున్న యువత పై అక్రమ అరెస్టులు,కేసులు చేయకుండా నిజ నిజాలు తెలుసుకుని పూర్తి దర్యాప్తు అనంతరం చర్యలు తీసుకో వాలని వారు తమ బాధను విన్నవించి వినతి పత్రం అందించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... రెండు రోజుల క్రితం కుభీర్ మండలానికి చెందిన ఓ వర్గానికి చెందిన మైనర్ అమ్మాయిని బెదిరించి, అత్యా చారానికి యత్నించిన, మరొక వర్గానికి చెందిన యువకుడిని పలువురు హిందువులు అడ్డుకున్నారని, ఆ వ్యక్తులపై హత్యాయత్నం కేసులు లాంటివి తొలగిం చాలని డిమాండ్ చేశారు.అక్రమ కేసులతో యువత కుటుంబీకులు భయభ్రాంతులకు గురి అవుతున్నారని,ఆ యువకుని చరవాణిలో కత్తులు,తల్వార్లు,గన్ లతో ఉన్న ఫొటోస్ వున్నాయని,అలాంటి వ్యక్తి ఎక్కడి వాడు,అతని షాప్,ఇండ్లలో సోదాలు చేసి అతనికి ఉగ్రవాదులతో, ఇంకా ఎవరితో అయిన సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ చేపట్టాలని కోరారు.

## వార్ధా ఎన్నికల ఇంచార్జిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**



పొరుగు మహారాష్ట్రలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ నియమితులయ్యారు. శుక్రవారం మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన పూర్తిస్థాయి కమిటి ప్రాథమిక శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి కమిటిలను పటిష్టంచేసి వచ్చేఎన్నికల్లో మహారాష్ట్రలో అధికార పీఠం కైవసం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో బూత్ కమిటి,శక్తికమిటిలదే కీలక పాత్ర అని సూచించారు.వార్ధా అంసెబ్లీకి జరిగే ఎన్నికల్లో పూర్తిస్థాయి బాధ్యతలు తీసుక న్ని అభ్యర్థి గెలుపు కోసం పనిచేయడం జరుగుతుందని అన్నారు.

## వాట్సాప్‌లో మెసేజ్‌లు పెట్టి కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారు

**ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**



**కాసిపేట, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

సింగరేణిలో లాభాల్లో ప్రకటన విషయంలో కొన్ని కార్మిక సంఘాలు వాట్సాప్‌లో మెసేజ్‌లు పెడుతూ కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. శుక్రవారం మందమర్రి ఏరియా కాసి పేట 1 ఇంక్లైన్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ద్వారా సమావేశం ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో వాటా 33% పంపిణీ విషయంలో ఏఐటీయూసీ అన్ని బొగ్గు బావుల మీద చార్ట్ ద్వారా తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పు దారి పట్టియ్యడానికి వచ్చిన లాభం 4700 కోట్లు అయితే 2412 ఓట్లు కార్మికులకు ఇస్తున్నారు, కార్మికులకు అన్యాయం చేశారని వాట్సాప్ లలో మెసేజ్‌లు పెట్టారని మండిపడ్డారు. ఈరోజు దీపావళి బోనస్ 93750 రూపాయలు, లాభా ల్లో వాటా ఒక్కో కార్మికునికి సుమారుగా 1,80,000 ఇప్పించిన ఘనత ఏఐటీయూసీదే అన్నారు. బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి మల్లేష్, ఏఐటీయూసీ నరసయ్య, ఫిట్ సెక్రెటరీ మినుగు లక్ష్మీనారాయణ, రవీందర్ పాల్గొన్నారు.

# కొమురంభీం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని జోడెన్ ఘాట్‌లో ఈనెల 17వ తేదీన జరగనున్న కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో ఆదివాసి, గిరిజన సంఘాల నాయకులతో కలిసి కొమురం భీమ్ వర్ధంతి వేడుకలకు సంబంధించిన గోడ ప్రతులు, కరపత్రాలు, ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసి, గిరిజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జల్ జంగల్ జమీన్ నినాదంతో బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహావీరుడు కొమురంభీమ్ అని అన్నారు. వర్ధంతి వేడుకల నిర్వహణలో భాగంగా అన్ని శాఖల సమన్వయంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి, గిరిజన సంఘాల నాయకులు, వర్ధంతి వేడుకల ఉత్సవ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు

**కాగజ్‌నగర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం దహేగాం మండలంలోని బిబ్ర గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేయడం లేదని శుక్రవారం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి నీటి సరఫరా లేకపోవడంతో విషయాన్ని ఎంపీడీవో కు సమాచారం తెలిపినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆగ్రహానికి గురైన కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ దళితులు అంటే చిన్నచూపు అని ప్రశ్నించారు. కొన్ని రోజుల నుండి గ్రామానికి నీటి సరఫరా జరగడం లేదని సంబంధిత గ్రామ కార్యదర్శి విషయాన్ని తెలియజేసిన పట్టించుకోలేదన్నారు. బి బ్రా గ్రామంలో ని మిషన్ భగీరథ నీళ్లు సరఫరా చేసిన అధికారుల నిర్లక్ష్యం వల్ల గ్రామంలో పైపులైన్లు సరిగా లేకపోవడంతో ఎస్సీ కాలనీ కి నీళ్లు రావడం లేదన్నారు. ఎన్నిసార్లు అధికారులకు సమస్యను విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవు అన్నారు. దళితులుగా పుట్టడమే తప్ప అంటూ నిరసన తెలిపారు. గ్రామానికి నీటి సరఫరా ఇవ్వకపోతే దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, గణపతి, జూమ్మిడిప్రకాష్, దుర్గం సావిత్రి, దుర్గం తిరుపతమ్మ, జుమ్మడి,విజయ జిమ్మిడి, జమున, సేవంత, గ్రామ పెద్దలు, మహిళలు, పలువురు పాల్గొన్నారు.

# కలప తెప్పలు అధికారుల కళ్లకు గంతలు

- ప్రాణహిత నది మార్గంలో అక్రమ దందా
- ప్రాణహిత,జాతీయ రహదారి మార్గంలో..
- తెప్పల ద్వారా ప్రాణహిత నదిమీదుగా తరలింపు
- కలప అక్రమ రవాణాకు అడ్డాగా ప్రాణహిత తీరం



**మంచిర్యాల, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** ప్రాణహిత నది మీదుగా టేకు కలప అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. స్మగ్లర్లు కలపను తెప్పలుగా మార్చి నది మీదుగా అక్రమంగా తరలిస్తున్నారు. అధికారుల కళ్లు కప్పి మహారాష్ట్ర నుంచి మంచిర్యాల మీదుగా ఇతర జిల్లాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పొరుగు రాష్ట్రం నుంచి కలప అక్రమ రవాణా తగ్గినట్లు అధికారులు భావిస్తున్నప్పటికీ స్మగర్లు గుట్టుచప్పుడు కాకుండా లక్షల రూపాయల విలువగల కలపను ఎల్లలు దాటిస్తూనే ఉన్నారు. మహారాష్ట్రలోని పలు గ్రామాలకు ప్రాణహిత ఇవతలి వైపున ఉన్న పలు ఊర్లతో రాకపోకలు, వ్యాపారాలు కొనసాగుతున్నాయి. ఇందులో అక్రమంగా చేసే దందాలే అధికంగా ఉన్నాయి. ప్రాణహిత నది సరిహద్దున ఉన్న మహారాష్ట్ర అటవీ ప్రాంతం నుంచి మంచిర్యాల జిల్లాలోని కోటపల్లి, వేమనపల్లి మండలాల్లో వివిధ గ్రామాల మీదుగా జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలకు కలప అక్రమ రవాణా అవుతోంది. ఆయా మండలాల్లోని పలు గ్రామాలు ప్రాణహిత నదీ తీరానికి సరిహద్దున ఉన్నాయి. నదీ అవతలి వైపు ఉన్న మహారాష్ట్రలోని తేకడ, రేగుంట, గర్కుపల్లి, మొట్లగూడెం తదితర ప్రాంతాల నుంచి అక్కడి స్మగర్లు టేకు చెట్లను నరికి దుంగలుగా మలుస్తున్నారు. ఈ దుంగలతో తయారు చేసిన తెప్పలను వర్షాకాలంలో ప్రవాహం ఉన్న రోజుల్లో ప్రాణహిత మీదుగా ఇవతలివైపు తరలిస్తున్నారు. వేసవిలో నీరులేని సమయంలో నేరుగా వాటిని నది దాటిస్తున్నారు. అలా ప్రాణహిత దాటి తెలంగాణకు వచ్చిన కలపను స్మగ్లర్లు స్వాధీనం చేసుకొని రహస్య ప్రాంతాల్లో నిలువ చేసుకుని అదునుచూసి ఇతర ప్రాంతాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**జాతీయ రహదారి మీదుగా..**

మహారాష్ట్రలోని అటవీ ప్రాంతాల నుంచి కలపను ఇవతలి వైపు సులువుగా తరలించేందుకు అక్కడి స్మగ్లర్లకు ప్రాణహిత నది కలిసి వస్తోంది. అక్రమ కలపను పట్టణ ప్రాంతాలకు తరలించేందుకు ఇక్కడి స్మగ్లర్లు 63వ జాతీయ రహదారిని ఎంచుకుంటున్నారు. అక్కడి కలప డిపోల్లో కొంతమేర పర్మిట్ కలపను కొనుగోలు చేస్తున్న స్మగ్లర్లు దానికి అక్రమంగా రవాణా చేసిన కలపను జతచేసి వివిధ వాహనాల ద్వారా అనుమానం రాకుండా సరిహద్దులు దాటిస్తున్నారు. జాతీయ రహదారిపై ఎక్కడ అటవీశాఖ తనిఖీ కేంద్రాలు లేకపోవడం స్మగర్లకు కలిసివస్తోంది. జూలైలో కోటపల్లి మండలం జనగామ శివారులోకి ప్రాణహిత నదిలో తెప్పలుగా టేకు కలప వస్తుందన్న సమాచారం మేరకు అటవీ



అధికారులు నిఘా ఉంచారు. తీరం వెంట గాలింపు చేపట్టగా సుమారు రూ.4 లక్షల విలువైన 20 టేకు దుంగలు లభ్యమయ్యాయి. అలాగే ఆగస్టు 29న కోటపల్లి మండలం వెంచపల్లి సమీపంలోని ప్రాణహిత నది మీదుగా తెలంగాణకు తెప్పల ద్వారా అక్రమంగా తరలిస్తున్న 29 టేకు దుంగలను అటవీ అధికారులు పట్టుకున్నారు. ఆ కలప విలువ రూ.2 లక్షలు ఉన్నట్లు తెలిపారు. గతేడాది అక్టోబరులో కోటపల్లి మండలం లింగన్నపేట వైపు నుంచి చెన్నూరుకు ఓ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న టేకు కలపను అధికారులు పట్టుకున్నారు. ఇందులో 20 వరకు టేకు దుంగలు ఉండగా రూ.లక్ష విలువైన కలపను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాళ్ల కళ్లు గప్పి స్మగ్లర్లు తరలించేదే పెద్ద మొత్తంలో ఉంటుందనే ప్రచారం ఉంది.

## ధాన్యం కొనుగోలుకు

# ఏర్పాట్లతో సిద్ధం కావాలి

## కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** వానాకాలం వరిధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దాసరి వేణు, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఏఎస్పీ ప్రభాకర్ రావుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఐకేపీ, కార్మిక, రవాణా, బ్యాంకు అధికారులు, రైస్‌మిల్లర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొను గోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలు, టార్పాలిన్ కవర్లు, గన్నిసంచులు, హక్‌రిమూవర్, డిజిటల్ మైక్రోమీటర్లు అందుబాటులో ఉంచాలన్నారు.

రైతులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా తాగు నీరు, నీడ ఇతరసదుపాయాలు కల్పించాలని తెలి పారు. జిల్లాలో 34కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అవసరం మేరకు అదనపుకేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు రూ.500బోనస్ ప్రకటిం చినందున సన్నరకం, దొడ్డురకం వడ్లు వేర్వేరుగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి సన్నరకం వడ్లు రాకుండా సరిహద్దు మండలాల్లో తనిఖీకేంద్రాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. కొనుగోలు అనం తరం జిల్లాలో ట్యాగింగ్ చేయబడిన రైస్‌మిల్లులకు సామర్థ్యం మేరకు కేటాయించిన ప్రకారం ధాన్యం తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారు లను ఆదేశించారు. ఐకేఈ, ప్యాక్స్ ఆధ్వర్యంలో కొను గోలు కేంద్రాలు ఏర్పాటు పర్యవేక్షించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధరలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను తప్పసరిగా రైతులకు చెల్లించాలని తెలిపారు. కొనుగోలుకేంద్రాలకు తీసుకురావాల్సిన ధాన్యం నాణ్యతపై పాటించాల్సిన నిబంధనలను గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించాలన్నారు.



# ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

## కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా

**కాగజ్‌నగర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని ఓల్డ్ బస్తి లో సర్వే ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ కిరణ్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించడంలో భాగంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ కొరకు పైలెట్ సర్వే నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో అందరి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కొరకు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామపంచాయతీలు, మున్సిపల్ వార్డులలో సర్వే నిర్వహించి ఈ నెల 9వ తేదీన వివరాలను పరిశీలించి నిర్ణీత ప్రొఫార్మాలో పొందుపరిచి నివేదిక అందించాలని అధికారులు ఆదేశించారు. ఒక కుటుంబానికి ఒక కార్డు ఉంటుందని, కుటుంబంలోని ప్రతి సభ్యుడికి ఒక ప్రత్యేక నంబర్ కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అన్నింటికీ ఒకే కార్డు అనుసంధానమై ఉంటుందని తెలిపారు. బృంద సభ్యులకు అందించిన జాబితా ప్రకారం పేర్లు, వివరాలు సరి చూసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లు నిబంధనల ప్రకారం తొలగించి, నూతనంగా వచ్చిన వారి పేర్లు నమోదు చేయాలని, ఉమ్మడి కుటుంబంలో పెళ్లి అయిన వారు ఉంటే వేరుగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందించనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కూలిన ఇండ్లకు పన్ను సవరింపు

## భువన్ సర్వేతో ఆస్తిపన్ను లెక్కలు - క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు

**కాగజ్‌నగర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)** కాగజ్‌నగర్ మున్సిపల్ ఆదాయం పెంచేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో 14,500ఇండ్లకు ఆస్తిపన్ను రూ.3.75కోట్లు వసూలు చేయాల్సి ఉంది. 2016, 2020సంవత్సరాల్లో భువన్ సర్వే చేశారు. ఈ సర్వేలో పాల్గొన్న సిబ్బంది ఇంటి ఫోటోలు, ఇంటి యాజమాని వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఆస్తి పన్నుల్లో ప్రస్తుతం ఇంటికి తేడాలు రావటాన్ని అధికారులు గుర్తించారు. ఇందులో 1460ఇండ్లు రెండంతస్తుల భవనాలుండగా, వీటికి కేవలం కింద భవనానికి మాత్రమే ఆస్తిపన్ను చెల్లిస్తున్నారు. వీటిని సవరించి ఆస్తిపన్ను రివైజ్ చేసేందుకు మున్సిపల్ కమిషనర్ అంజయ్య ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టరు లింగయ్య, రవీందర్ సవరించాల్సిన ఆస్తిపన్ను బిల్లులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. రెండంతస్తుల భవనాలకు ఆస్తి పన్ను ఎంతమేర వస్తోంది? ప్రస్తుతం కడుతున్న ఆస్తిపన్ను ఎంత అని విచారించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తున్నారు. ఈ నివేదికల ఆధారంగా ఇప్పుడు ఆస్తిపన్ను రెండింతలు కానుంది. అలాగే కొన్నిసంవత్సరాలుగా ఆస్తిపన్నులో పేరు ఉన్న యాజమానులు ప్రస్తుతం లేకపోవటంతో వాటిని తొలగించనున్నారు. ఇలా 1000మంది ఆస్తిపన్ను దారులున్నట్టు అధికారులు గుర్తించారు. వీరికి బిల్లింగ్ సరిచేసి ఏటా ఆస్తి పన్ను కట్టేట్టు సూచిస్తున్నారు. వీటితోపాటు ఒకే ఇంటికి డబుల్ ఆస్తి పన్నుల బిల్లులు వస్తుండటంతో సవరించాలని పలువురు లబ్ధిదారులు నేరుగా మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. వీటిని కూడా పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు నివేదికలను సిద్ధం చేస్తున్నారు. ఆస్తిపన్ను రివైజ్ చేస్తుండటంతో మున్సిపల్ కార్యాలయానికి మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉంది. దాదాపు రూ.10నుంచి రూ.20లక్షల మేర ఆస్తిపన్ను పెరిగే అవకాశాలున్నట్టు అధికారులు పేర్కొంటు న్నారు. పట్టణంలోని 30వార్డుల్లోని డబుల్ అంతస్తు భవనాలకు సంబంధించిన ఆస్తిపన్ను రివైజ్ చేసేందుకు అధికారులు ప్రయ త్నాలు చేస్తున్నారు.

**వివరాలను ఆన్‌లైన్ చేస్తున్నాం..**

**అంజయ్య, కమిషనర్, కాగజ్‌నగర్**

ఆస్తి పన్నును ఆన్‌లైన్ చేసేందుకు 2016, 2020లో భువన్ సర్వే చేశాం. ఈ సర్వేలో ప్రధానంగా ఆస్తిపన్ను వసూలుకు ఇంటి యాజమాని వివరాలు, ఇంటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. పూర్తి వివరాలు పురపాలక సైట్‌లో పొందుపర్చారు. ఆస్తిపన్నులో తేడాలు వచ్చిన 1460ఇండ్లు ఉన్నాయి. ఇవి రెండు అంతస్తుల్లో ఉండగా, ఒక అంతస్తుకు మాత్రమే ఆస్తిపన్ను కడుతున్నారు. వీటిని రివైజ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక



జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు

- రెండవ రోజు బ్రహ్మచారిని అవతారంలో అమ్మవారు
- ఘనంగా నవరాత్రి ఉత్సవాలు
- భక్త జనసంద్రమైన బాసర క్షేత్రం
- అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



**బాసర, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారి సన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నయి. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం అమ్మవారు బ్రహ్మ చారిణి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు పూజలు నిర్వహించి పులిహోర నైవేద్యం సమర్పించారు. వేకువజామున 5 గంటల నుండి అమ్మవార్ల దర్శనానికి భక్తులు తరలివస్తున్నారు.భక్తులు గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి నది తీరాన గల శివాల యంలో అభిషేక అర్చన పూజలు చేశారు. అనంతరం భక్తులు తమ చిన్నారులకు ఆలయంలోని అక్షరాభ్యాస మండపంలో అక్షరాభ్యాస పూజలు జరిపించి ఆలయంలో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి సన్నిధిలోని నిత్యాఅన్నదన సత్రంలో భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

**అమ్మవారి సన్నిధిలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుల పూజలు**

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య సభ్యులు అమ్మవాళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న వీరిని ఆలయ అధికారులు అర్చకులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి సన్నిధిలో వీరిచే ఆలయ అధికారులు అర్చకులు ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి హారతినిచ్చి ఆశీర్వదించారు. ఆలయ ఆశీర్వాద మండపంలో వీరిని ఈఓ విజయ రామారావు సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



### బాసర ఆర్జీయూకేటీలో
# అనుబంధంగా క్యాంపస్‌ల ఏర్పాటుకు సన్నాహాలు

**ఇంజినీరింగ్‌తో పాటు మల్టీ డిసిప్లినరీ కోర్సులు**
**ప్రభుత్వానికి సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదన**



**నిర్మల్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

బాసరలోని రాజీవ్‌గాంధీ సాంకేతిక, వైజ్ఞానిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ)కు అనుబంధంగా మరో రెండు కొత్త క్యాంపస్?లను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కొత్త ట్రిపుల్ ఐటీలను నెలకొల్పుతామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికల్లో హామీ ఇచ్చిన నేపథ్యంలో ఇటీవల మంత్రివర్గ ఉప సంఘంలోనూ వాటి ఏర్పాటుపై చర్చ జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఒక్క క్యాంపస్ అయిన అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.గ్రామీణ ప్రాంతాల నుంచి ఐటీ నిపుణులు తయారు కావాలన్న ఉద్దేశంతో 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన మూడు ట్రిపుల్ ఐటీల్లో బాసర ఆర్జీయూకేటీ ఒకటి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలో బాసర ట్రిపుల్ ఐటీ మిగిలింది. గ్రామీణ విద్యార్థుల నుంచి పోటీ అధికమైనందున ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మరో క్యాంపస్ ను నెలకొల్పాలని విద్యావేత్త ఐఐటీ రామయ్య ఎన్నో ఏళ్లుగా కోరుతూ వచ్చినా అది నెరవేరలేదు. బాసర ఆర్జీయూకేటీలో ప్రతి ఏటా 1500 మంది ప్రవేశాలు పొందుతున్నారు. ఆరేళ్ల ఇంటి గ్రేటెడ్ బీటెక్ కావడంతో బాసర ట్రిపుల్ ఐటీ 9 వేల మందికి పైగా విద్యార్థులతో కిక్కిరిసి పోతోంది. విద్యారంగంలో సంస్కరణలపై ఇటీవల మంత్రి శ్రీధర్‌బాబు ఛైర్మన్‌గా మంత్రివర్గ ఉప సంఘం సమావేశమైంది. ఇందులో రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ నాలుగు ప్రతిపాదనలను సమర్పించినట్లు తెలుస్తోంది. మరో రెండు ఆర్జీయూకేటీ క్యాంపస్?లను ప్రారంభించడం వాటిలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం లాంటి ప్రతిపాదనలు అందులో ఉన్నాయి. ప్రస్తుతం బాసర ఆర్జీయూకేటీలో సంప్రదాయ ఇంజినీరింగ్ కోర్సులు మాత్రమే ఉన్నాయి. ఇవే కాకుండా వాటికి అదనంగా బీటెక్ బయో టెక్నాలజీ, బయో మెడికల్, బయో ఇన్‌ఫర్‌మేటిక్స్, ఫార్మా టెక్నాలజీ వంటి ఇంజినీరింగ్, బయో సైన్స్ వంటి మల్టీ డిసిప్లినరీ కోర్సులను ప్రవేశపెట్టను న్నారు. పూర్తిగా గురుకుల ప్రాంగణాలు కావడంతో ఒక్కో దానికి కనీసం 100 ఎకరాల భూమి, రూ.500 కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# బాసర ట్రిపుల్ ఐటీని సందర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు

**బాసర, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ట్రిపుల్ ఐటీలో చీఫ్ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కాలేజీను సందర్శించారు. కళాశాలలో పర్యటించే సమయంలో కమిషన్ సభ్యులకు విద్యార్థులు తమ ఇబ్బందుల గురించి వివరించారు. ఇక పర్యటన అనంతరం సభ్యులు కళాశాల అధికారులతో సమావేశం నిర్వహించారు. అయితే 6000 మంది బాలికలకు నలుగురు కేర్ టేకర్లు మాత్రమే ఉండడం పై కమిషన్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కళాశాలలోని మెస్‌లను తనిఖీ చేసి ఆహారాన్ని రుచి చూశారు. దీంతోపాటు కమిషన్ సభ్యులు నిర్వహించిన మీటింగ్‌కు హాజరుకాని చీఫ్ వార్డెన్ శ్రీధర్ పై ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు సీరియస్ అయ్యారు. అలాగే విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించిన అతనిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విధుల నుంచి తొలగించాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా ప్రభుత్వ ఫ్యాకల్టీని నియమించాలని కమిషన్ సభ్యులు వీసీకి తెలపడంతో నియామకాలపై కసరత్తు చేస్తుందని ఇన్చార్జి వీసి వెంకటరమణ కమిషన్ సభ్యులకు తెలిపారు. కాగా కళాశాల పర్యటన అనంతరం కమిషన్ సభ్యులు నిజామాబాద్ బయలుదేరి వెళ్ళిపోయారు.


## విలేకరులు కావలెను

ప్రజాసమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బ్యూరో ఇన్-చార్జీలు, జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ, డివిజన్ ఇన్-చార్జీలతో పాటు మండల విలేకర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించండి.

**సయ్యద్ కరీం**
ప్రధాన సంపాదకులు
ప్రభాత సమాచారం డిజిటల్ మీడియా
9440977660, 9110718194

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక


# సోయా కొనుగోళ్లు ప్రారంభం

- మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో పంట కొనుగోళ్లు
- క్వింటాలు మద్దతు ధర రూ.4,892
- రైతులు దళారులను నమ్మిమోసపోవద్దు
- రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

వానాకాలంలో అన్నదాతలు సాగుచేసిన సోయా పంట కొనుగోళ్లను శుక్రవారం ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే పాయల శంకర్ అదనపు కలెక్టర్ శ్యామల దేవి ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డిలు ప్రారంభించారు. కనీస మద్దతు ధర క్వింటాలకు 4892 నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ అన్నదాతలు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. అదేవిధంగా పత్తిని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ ద్వారా త్వరలో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే మార్కెట్లో రైతులకు వారు పండించిన పంటకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరలు కల్పిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సమస్య ఉండకుండా రైతులు ఎండబెట్టిన సోయాలనే మార్కెట్ కు తీసుకురావాలని కోరారు.కాగా మార్కెట్‌కు వచ్చే రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి బోజారెడ్డి మాట్లాడుతూ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సోయా కొనుగోళ్లను ప్రారంభించగా, ఆదిలాబాద్‌లో 16 కేంద్రాలను ఏర్పాటు చేసి సోయా పంటను రైతుల నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రైవేటు వ్యాపారస్తుల వద్ద అమ్ముకొని రైతులు నష్టపోకుండా ఉండేందుకే ముందస్తుగా ఈ కొనుగోళ్లను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. రైతుకు ఎక్కడ నష్టం జరగకుండా మార్కెట్ లో సరైన చర్యలు తీసుకుంటామని,అధికారులు సైతం పంటను విక్రయించిన రైతులకు సకాలంలో తమ ఖాతాలో డబ్బులు జమ చేసేలా చూడాలని ఆదేశించారు. ముందుగా తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన చింతలపల్లి ప్రమోద్ రెడ్డి రైతు నుంచి తూకం వేసి ఆయన సత్కరించారు. ఇందులో భాగంగా మార్కెట్‌కి వచ్చిన సోయాలను ఎమ్మెల్యే అదనపు కలెక్టర్ డిసిసిబి చైర్మన్ డిసిఒ మార్కెట్ అధికారులు కలిసి పరిశీలించారు.